ఎమ్మెల్సీ కవిత అరెస్టు రాజకీయ కుట్ర

రవికుమార్ గుప్త

వనస్థలిపురం, మార్చి 17 : భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్త విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే కవితను అరెస్టు చేశారన్నారు. తాము అరెస్టు చేయబోమని సుప్రీం కోర్టుకు చెప్పిన ఈడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్ని రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తుందన్నారు. తమ రాజకీయ అవసరాల కోసం ప్రజల మధ్య చిచ్చులు పెట్టడమే కాకుండా వ్యవస్థలను కూడా వాడుకుంటున్నారన్నారు. ఎమ్మెల్సీ కవితపై పెట్టిన తప్పుడు కేసులను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

వ్యక్తి అదృశ్యం

రాహుల్ సింగ్

మలక్‌పేట, మార్చి 17 : వ్యక్తి అదృశ్యమైన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో చోటు చేసుకుంది. ఎస్ఐ సురేశ్ కథనం ప్రకారం బీహార్ రాష్ట్రం ఈస్ట్ చంప్రారన్ జిల్లా మెహసీ మండలం కస్బా గ్రామానికి చెందిన శ్వేతారాజ్, అదే రాష్ట్రం వైశాలి జిల్లా హాజీపూర్ మండలం అల్లీయార్‌పూర్ గ్రామానికి చెందిన ఈ వెంట్ మేనేజర్ రాహుల్ సింగ్‌లు 2021లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. రెండేళ్లుగా మూసారాంబాగ్ డివిజన్‌లోని శ్రీపురం కాలనీలో నివాసముంటున్నారు. శ్వేత ఏడాదిక్రితం ప్రసవం కోసం పుట్టింటికి వెళ్లి ఈ నెల 13న సాయంత్రం శ్రీపురం కాలనీకి చేరుకోగా భర్త కనిపించలేదు. శ్వేతారాజ్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేశ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అస్తవ్యస్తంగా రహదారి

- ఇబ్బందులు పడుతున్న గిరిజనులు
- మరమ్మతులు చేయాలని వేడుకోలు

మట్టి తేలిన మద్దెల కుంట మీదుగా వెళ్లే రహదారి

కందుకూరు. మార్చి 17 : మండల పరిధిలోని నేదునూరు గ్రామం మీదుగా కడ్తాల్ మండలం మద్దెల కుంట తండాకు రోడ్డు వసతి సక్రమంగా లేకపోవడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కంకరతేలి గుంతలమైన రోడ్డుతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. ఏ చిన్న పనికి బయటకు వెళ్లాలన్నా రోడ్డు అధ్వానంగా ఉండటంతో సకాలంలో చేరుకోలేకపోతున్నారు.నేదునూరు గ్రామం నుంచి తండావరకు 4 కిలోమీటర్లు ఉంటుంది.రహదారి గుంతలమయంగా ఉంది. ఇప్పటి వరకు ఈ రోడ్డుకు అక్కడక్కడ మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారు.అయితే ఈ రోడ్డు రెండు గ్రామాలను కలిసి ఉన్నందున గుంతల మయమైన రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డు వెంబడి రావిచెట్టు గ్రామంతో పాటు షాద్‌నగర్ వెళ్లాలన్న దగ్గరవుతుంది. ఈ రోడ్డును పట్టించుకోకపోవడంతో సమస్యలు తలెత్తున్నాయి. ఈ గిరిజన తండాలో ఏమైనా సమస్యలు వస్తే రహదారి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

శ్రీసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

అధ్యక్షుడు గణేశ్‌యాదవ్

మన్సూరాబాద్, మార్చి 17: మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఆర్. రామకృష్ణ, ఎన్. లక్ష్మయ్య వ్యవహరించారు. కాలనీ అధ్యక్షుడిగా పోచబోయిన గణేశ్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా పీవీ రమణమూర్తి, ఎం. అశోక్, ప్రధానకార్యదర్శిగా జి. రమేశ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా పి. సత్తిరెడ్డి, పి. రవి, కోశాధికారిగా వై. హన్మంతరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కె. యాదగిరి, బి. మురళీమోహన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోచబోయిన గణేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాలనీ సర్వసభ్య సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేసి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఇరవై ఏడు సంవత్సరాలుగా తనను కాలనీ అధ్యక్షుడిగా ఎన్నుకుంటున్న కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సత్వరమే పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేస్తాం

కార్పొరేటర్ నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మన్సూరాబాద్, మార్చి 17: శివారు కాలనీల్లో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి బాలాజీనగర్, శివంహిల్స్‌కాలనీల్లో ఆదివారం పర్యటించిన ఆయన అక్కడి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న మహిళా భవనం పనులను త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. శివంహిల్స్‌కాలనీలో యూజీడీ, రోడ్డు నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని అందుకు కావల్సిన నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది ప్రజలు గమనించాలని సూచించారు. కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బ్రహ్మయ్యచారి, రమణారెడ్డి, గుండు వెంకటేశ్, కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. లింగోజిగూడ డివిజన్ గ్రీన్‌పార్కు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన జాతీయ బంజారా మిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పాత కమిటీని రద్దు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జాతీయ బంజారా మిషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కృష్ణనాయక్, ప్రధాన కార్యదర్శిగా రాజయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిచ్యానాయక్, బావాజీ, రవినాయక్, తుల సీరాం, సేవాలాల్, వెంకట్‌రాథోడ్, లక్ష్మీబాయి, దుర్గాబాయి, మంగ్లీబాయి, సుజాత, అలివేలు, సీమా రాథోడ్ పాల్గొన్నారు. – ఎల్బీనగర్ , మార్చి 17 :

సీఎంకు కృతజ్ఞతలు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించినందుకు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న మల్‌రెడ్డి రాంరెడ్డి.

–ఎల్బీనగర్ , మార్చి 17

నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు

తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చక్కెర్మన్‌గా నియమితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్ తదితరులు.

– ఎల్బీనగర్ , మార్చి 17 :

సమస్యల పరిష్కారానికి కృషి

కాలనీ వాసులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, మార్చి 17 : డివిజన్ పరిధిలోని శివారు కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హామీఇచ్చారు. ఆదివారం డివిజన్‌లోని శ్రీనివాస కాలనీ, సాయి సూర్య కాలనీల్లో స్థానిక కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసకాలనీ, సాయి సూర్య కాలనీల్లో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులతో చర్చించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సూర్య కాలనీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు అఖిల్ పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణం

కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత

మాదన్నపేట, మార్చి 17: శ్రీ బాల భ్రమరాంబిక గొల్లకేతమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి కల్యాణ మహోత్సం ఆదివారం మాదన్నపేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు తంగెళ్ల సుధీర్ తెలిపారు. 12 సంవత్సరాలుగా కల్యాణం క్రమం తప్పకుండా 2 సంవత్సరములకు ఒక్కసారి అంగరంగ వైభవంగా నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. కల్యాణం అనంతరం నర్రి మాధవి,నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత స్వామి వారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సహదేవ్ యాదవ్,శ్రీనాథ్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా వెంకన్నగౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

మన్సూరాబాద్, మార్చి 17: టీపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా చెనగాని వెంకన్నగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ ఉత్తర్వులను జారీ చేసి నియామకపత్రాన్ని చెనగాని వెంకన్నగౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెనగాని వెంకన్నగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి జాలె వెంకట్‌రెడ్డి, నాయకులు దుబ్బాక గోపాల్‌రెడ్డి, మలక్‌పేట మనోహర్, ఎర్ర శేఖర్‌గౌడ్, కడారి బాలకృష్ణ, అయిటిపాముల నగేశ్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సైదాబాద్, మార్చి 17 : పదో తరగతి వార్షిక పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. సైదాబాద్ జోన్ పరిధిలోని 22 పరీక్ష కేంద్రాలలో 4,886 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 11 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 178 మంది బాలురు, 238 బాలికలు పరీక్షలు రాయనున్నారు. అదే విధంగా మూడు ఎయిడెడ్ పాఠశాలల నుంచి 52 మంది బాలురు, 60 మంది బాలికలు, రెండు ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు చెందిన 156 బాలురు, 124 మంది బాలికలు పరీక్షలు రాస్తున్నారు. పది వార్షిక పరీక్షలకు 4,886 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాస్తుండటంతో పరీక్షల నిర్వహణకు దాదాపుగా 300 మంది ఇన్విజిలెటర్లను ఎంపిక చేశారు. అదే విధంగా 22 పరీక్ష కేంద్రాలకు ఇద్దరు చొప్పున చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులను నియమించి సజావుగా నిర్వహించటానికి సర్వం సిద్ధం చేశారు. ప్రైవేట్ విద్యార్థుల కోసం చార్మినార్ జోన్ పరిధిలో ఒక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

సమయానికి విద్యార్థులు రావాలి

పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయం కంటే అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష మొదలైన తర్వాత ఐదు నిమిషాల వరకు అనుమతి ఇస్తాం. పది వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించటానికి అవసరమైన సిబ్బందిని నియమించాం. ఆకస్మిక తనిఖీలు చేయటానికి ప్రత్యేక స్క్వాడ్స్, పరీక్షల పర్యవేక్షణకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లు, పేపర్ పాయింట్ కస్టోడియంట్ అధికారులను నియమించాం. పరీక్ష కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి. పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచటానికి తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నాం. హాల్ టికెట్లు ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్నవారిని సైతం అనుమతి ఇస్తాం. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, పది పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించటానికి పకడ్బందీగా ఏర్పాటు చేశాం.

–తిరునగరి రాధాకృష్ణ ,సైదాబాద్ జోన్ ఉప విద్యాశాఖ అధికారి

విద్యారంగంలోమైలురాయిగా నిలిచిన లక్ష్య స్కూల్ రెండో బ్రాంచ్‌ను వనస్థలిపురంలో ఆదివారం ప్రారంభించినట్లు విద్యా సంస్థల చైర్మన్ సోమవరపు కార్తీక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అత్యున్నత విద్యాప్రమాణాలను పాటించి విద్యార్థుల మానసిక, శారీరక ఉల్లాసానికి కృషి చేస్తామన్నారు. ఆధునిక బోధన పద్ధతులను పాటించి విద్యార్థులను నేటి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తామని తెలిపారు. గోవర్ధని విద్యాసంస్థల సొసైటీ చైర్మన్‌గా, నేహాసూద్ ప్రిన్సిపాల్ ఉన్నారు.

మార్గం రాజేశ్‌కు ఉత్తమ సేవా రత్న పురస్కారం

ఆర్కేపురం, మార్చి 17 : ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌కు ఉత్తమ సేవా రత్న పురస్కారం అందజేశారు. మార్గం రాజేశ్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ఆర్‌కే ఫౌండేషన్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలం వెంకట్‌రెడ్డి, రమణారావు, దాసు, విద్యాలత తదితరులు ఉన్నారు.

చంపాపేటలో వాహనాల తనిఖీలు

వాహనాలను తనిఖీ చేస్తున్న సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్,సిబ్బంది

సైదాబాద్, మార్చి 17 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం సైదాబాద్ పోలీసులు చంపాపేట రహదారిపై వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఆధ్వర్యంలో సైదాబాద్ పోలీసులతోపాటు ప్రత్యేక బలగాలతో కలిసి వాహనాలను సోదాలు చేశారు. ఈ సందర్భంగా అనుమానిత వాహనాలను, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సైదాబాద్ గ్రీన్ పార్క్‌కాలనీలోని ఇంటిగ్రేటెడ్ ఇంటర్ కమిషనరేట్ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి సీఏఎస్ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. రెండు కమిషనరేట్ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి, వాహనాల తనిఖీలు విరామం లేకుండా నిర్వహిస్తున్నారు. చెక్‌పోస్ట్‌లో ప్రత్యేక సిబ్బంది ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు వాహనాల తనిఖీలు కొనసాగిస్తారని సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ తెలిపారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న సీసీఎస్ ప్రతినిధులు

చర్లపల్లి, మార్చి 17 : అనుమానితులు కాలనీలలో కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధి ఎంపెల్లి పద్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ సాయికృష్ణ ఎన్‌క్లేవ్ కాలనీలో ఆదివారం ఉదయం ఓ ఇంట్లోకి చొరబడ్డ అనుమానితుడిని కాలనీ వాసులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల అదుపుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానితులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కుమార్‌స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డికి సన్మానం

నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న అఫ్జల్ భేగ్, నాయకులు

కందుకూరు. మార్చి 17 : తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని సన్మానించారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటరు ఎండీ అఫ్జల్ బేగ్‌తో పాటు నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, బుక్క పాండురంగారెడ్డి, వత్తుల నారాయణతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాలతో సన్మానించారు. మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నర్సింహారెడ్డికి వారు విన్నవించారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా పని చేసి గ్రామాలకు నిధులు మంజూరు చేస్తానని ఆయన తెలిపారు.

ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

మన్సూరాబాద్, మార్చి 17: పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార రథాన్ని ఆదివారం నాగోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండా ఊపి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం బాల కృష్ణగౌడ్, సిద్దా ఐలయ్య, పాల్వాయి సంజీవరెడ్డి, కేశిరెడ్డి పద్మారెడ్డి, వస్పరి మల్లేశ్, రావుల శ్రీనివాస్‌గౌడ్, నరేం దర్‌సింగ్, రాముగౌడ్, మనోజ్ కుమార్, చరణ్‌సాగర్, గోపాల్‌శర్మ, శ్రీకాంత్, మనోజ్ పాల్గొన్నారు.

ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ